# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 117 గుంటూరు, బుధవారం 07- 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# తాట తీస్తా





**అమరావతి, జనవరి 06 క్రైమ్ కౌంటర్ న్యూస్):** సోషల్ మీడియాలో విద్వేష పూరిత వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయాలపై సద్విమర్శలు చేస్తే స్వాగతిస్తామన్నారు. మహిళలపై అసభ్యకర పోస్టులు చేసే వారిపై నిఘా పెట్టాలని పేర్కొన్నారు. మంగళవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో సోషల్ మీడియా జవాబుదారీతనం, పౌరుల రక్షణను బలోపేతం చేయడం అనే అంశంపై నిర్వహించిన మంత్రుల సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్దేశపూర్వక విద్వేష వ్యాఖ్యలను సహించబోమన్నారు.ఏఐ ఆధారిత డీప్ ఫేక్, అసభ్య కంటెంట్‌ను అరికట్టాలని లోకేశ్ తెలిపారు. నిర్ణీత వయస్సు వచ్చిన తర్వాతే.. సోషల్ మీడియాను వీక్షించేలా నిబంధనలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలపై అవమానకర, అసభ్యకరమైన పోస్టులు పెట్టే వారిపై నిఘా పెట్టాలని చెప్పారు. ప్రజాభీష్టాన్ని అడ్డుకోవడం తమ ఉద్దేశం కాదని.. అదే సమయంలో ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ పేరుతో ఆర్గనైజ్డ్‌గా దురుద్దేశ పూర్వక పోస్టులు పెడుతున్నారన్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించమని మంత్రి లోకేశ్ కుండబద్దలు కొట్టారు.

ప్రతిపక్షలు ధర్నా చౌక్ లాంటి ప్రదేశాల్లో నిరసన తెలియజేయ

2లో

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం

# కీలక నిర్ణయాలు

**అమరావతి, జనవరి 06 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం రాజధాని అమరావతిలో జరిగిన ఏపీసీఆర్డీఏ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివిధ అంశాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో వీధి శూల ఉన్న 112 ప్లాట్లకు ప్రత్యామ్నాయంగా స్థలాలు కేటాయింపునకు అంగీకారం తెలిపారు. రాజధానిలో భూమి లేని నిరుపేదలకు ఇచ్చే పెన్షన్లను మైనర్లు అయిన అనాథలకు వర్తింపచేయాలని ఆమోదించారు.రాజధాని ప్రాంతంలోని కృష్ణా నదీ తీరాన్ని మెరీనా తరహాలో అభివృద్ధి పరచాలనే ప్రతిపాదనలను ఈ సీఆర్డీఏ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వాటర్ ఫ్రంట్, జెట్టీలు, టూరిజం లీజర్ బోట్లు, ఫుడ్ ప్లాజాలు, ల్యాండ్ స్కేప్ పనులుకు పీపీపీ విధానంలో చేపట్టేందుకు టెండర్లు పిలవాలని కూడా నిర్ణయించారు. ఈ రోజు ఏపీసీఆర్డీఏ 57వ సమావేశం జరిగింది.



**ఈ సమావేశం అనంతరం..**

ఈ సీఆర్డీఏ సమావేశం అనంతరం ఎంఏయుడి ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్‌తో కలిసి మంత్రి నారాయణ విలేకర్లతో మాట్లాడారు. ఏపీసీఆర్డీఏలో 754 పోస్టులకు రాటిఫికేషన్ చేశారని వివరించారు. ఈ ప్రాంతంలో తల్లిదండ్రులతోపాటు భూమి లేని ఏడుగురు మైనర్లకు పెన్షన్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపారన్నారు. వాణిజ్య ప్లాట్లకు గతంలో వాస్తు వద్దన్నారు.. అయితే వాటిలో కొన్నింటిని పరిశీలించాలని కోరారని పేర్కొన్నారు. వీటితోపాటు ఇలాంటివి

2లో



## భోగాపురం విమానాశ్రయంపై వైసీపీ రాజకీయం చేస్తోంది

**అమరావతి, జనవరి 06 క్రైమ్ కౌంటర్ న్యూస్):** భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ పై కూటమి ప్రభుత్వం – వైసీపీ మధ్య క్రెడిట్ పంచాయితీ తారాస్థాయికి చేరింది. రెండు రోజుల క్రితం మొదటి వాలిడేషన్ ఫ్లైట్ సక్సెస్‌ఫుల్‌గా ల్యాండ్ అయిన తర్వాత ఈ రచ్చ మరింత ముదిరింది. ఈ నేపథ్యంలో మైలవరం టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వైసీపీపై ఘాటుగా విరుచుకుపడ్డారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌పై వైసీపీ నీతిమాలిన రాజకీయాలు చేస్తోంది. ఎవరికో పుట్టిన బిడ్డను తన బిడ్డ అని చెప్పుకునే స్థాయికి వైసీపీ నాయకులు దిగజారారు అంటూ ఎద్దేవా చేశారు. వైసీపీ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా సూచనలు ఇస్తే స్వీకరిస్తామని, కానీ ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. మెడికల్ కాలేజీల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కూటమి కృషి చేస్తుంటే, వైసీపీ కోటి సంతకాల పేరుతో కుట్రలు పన్నుతోందని విమర్శించారు. అనవసర రాజకీయాలు మాని ప్రజల మేలు కోసం పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో కొంత అయినా ప్రజలు ఆదరిస్తారని, ఆ విషయం వైసీపీ నేతలు గ్రహించాలని సూచించారు. కాగా, భోగాపురం ప్రాజెక్ట్ 2015లో చంద్ర బాబు హయాంలో మొదలైంది. భూసేకరణ, టెండర్లు టీడీపీ హయాంలోనే పూర్తయ్యాయి. ఇప్పుడు మళ్లీ కూటమి వచ్చాక పనులు వేగ వంతమయ్యాయి. వైసీపీ ఇప్పుడు క్రెడిట్ కొట్టే ప్రయత్నం చేస్తోందని కూటమి నేతలు ఆరోపి స్తున్నారు. మరోవైపు, భోగాపురం విమానా శ్రయంలో ఈ ఏడాది జూన్ నాటికి కమర్షి యల్ ఆపరేషన్స్ మొదలయ్యే అవకాశం ఉంది

## టీడీపీ కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎష్ షర్మిల విమర్శలు




**జనవరి 06 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీద ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి విమర్శలు గుప్పించారు. సూపర్ సిక్స్ హామీల అమలుపై కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వైఎస్ షర్మిల.. తాజాగా జాబ్ క్యాలెండర్ అంశాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. టీడీపీ కూటమి సర్కారుతో పాటుగా వైసీపీపై కూడా విమర్శలు గుప్పించారు. తాము అధికారంలోకి వస్తే ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ప్రకటిస్తామంటూ అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు.. రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఆ విషయంపై నోరెత్తడం లేదని షర్మిల విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తరుపున ఈ విషయంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కూటమి పార్టీల రెండేళ్ల పాలన హామీలు ఘనం.. అమలుకు ఘరానా మోసం. ఏటా జనవరి వస్తోంది.. పోతోంది. సంవత్సరాలు మారుతూ క్యాలెండర్ మారుతున్నా.. ఫస్ట్ తారీఖున ఇస్తామని చెప్పిన జాబ్ క్యాలెండర్‌కు మాత్రం దిక్కులేదు. రికార్డు చేసి పెట్టుకోండని ఇచ్చిన వాగ్దానానికి విలువ లేదు. ఉద్యోగాల పేరుతో ఆశ చూపి, భారీగా నిరుద్యోగుల ఓట్లు దండుకుని, రెండో ఏడాది కూడా జాబ్ క్యాలెండర్‌పై ఊసెత్తకుండా, వారి జీవితాలతో చెలగాటం ఆడేందుకు కూటమి ప్రభుత్వానికి సిగ్గుండాలి. c అంటూ వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు.

2లో

## కోనసీమ జిల్లా గ్యాస్ లీక్ ఘటన.. అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు

కోనసీమ జిల్లా , జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లాలోని ఇరుసుమండలో గల మలికిపురం మండలంలో ఓఎన్‌జీసీ డ్రిల్ సైట్ నుంచి నిన్న(సోమవారం) గ్యాస్ లీకైన విషయం తెలిసిందే. ఇరుసుమండలో పైప్‌లైన్ నుంచి గ్యాస్ ఎగజిమ్మింది. గ్యాస్ ఎగజిమ్మడంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. అయితే, ఓఎన్‌జీసీ డ్రిల్ సైట్ నుంచి లీకైన గ్యాస్ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. ఇవాళ(మంగళవారం) ఏపీ సచివాలయంలో సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కోనసీమ జిల్లా కలెక్టర్, ఎస్పీలఅబశ్రీశ్రీతో ఫోన్‌లో మాట్లాడి వివఅబశ్రీశ్రీరాలు తెలుసుకున్నారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపఅబశ్రీశ్రీట్టాలఅబశ్రీశ్రీని ఆదేశాలు జారీ చేశారు. సురక్షత ప్రాంతాలకు ప్రజలను తరలించాలని కలెక్టర్‌కు ఆదేశించారు. ఓఎన్‌జీసీ కంపెనీ ప్రతినిధులఅబశ్రీశ్రీతో మాట్లాడి సాంకేతిక నిపుణులఅబశ్రీశ్రీతో మంటలను అదుపులోకి తీసుకురావాలని మంత్రి దిశానిర్దేశం చేశారు.



ఈ ఘటనపై ఎప్పటికప్పుడు పర్యవేక్షస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి ప్రఅబశ్రీశ్రీస్తుత పఅబశ్రీశ్రీరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సుమారు 25



## అధికారులకు కీలక ఆదేశాలు

**అమరావతి, జనవరి 06 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ణ ప్రాజెక్ట్‌పై ఏపీ సచివాలయంలో ఇవాళ(మంగళవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ లక్ష్యలు, అమలు విధానం, కాలపరిమితి, పర్యావరణ ప్రయోజనాలపై విస్తృతంగా చర్చించారు. ప్రాజెక్ట్ అమలుకు అవసరమైన శాఖల సమన్వయం, నిధుల విని యోగం, దశలవారీ కార్యాచరణ పై మాట్లాడారు. 2030

2లో

# జగన్‌పై మంత్రి నిమ్మల ఫైర్

**అమరావతి, జనవరి 06 క్రైమ్ కౌంటర్ న్యూస్):** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. రాయలసీమపై జగన్, వైసీపీ మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్లలో రాయలసీమకు ఏం చేశావని అక్కడి ప్రజలే జగన్‌ను అడుగుతున్నారన్నారు. రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు అన్నీ తెలుగుదేశం పార్టీ హయాంలోనే ప్రారంభమయ్యాయని తెలిపారు. ఐదు సంవత్సరాల





పాలనలో సినిమా సెట్టింగులు వేసి ఉత్తుత్తి ప్రాజెక్టులు ప్రారంభించారంటూ ఫైర్ అయ్యారు. ఏ ప్రాజెక్ట్ చెప్పినా గుర్తొచ్చేది వారే...

రెండు రోజులు నుంచి వైసీపీ కరపత్రికలో అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాయలసీమ ప్రజలు మరింత ఆలోచనాపరులని, దిట్టలని...

జగన్ అబద్ధాలను వారు నమ్మరన్నారు. రాయలసీమ కోసం

2లో

# ఏసీఏ కీలక నిర్ణయం..



**విజయవాడ, జనవరి 06 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏడాది కాలంలో ఏసీఏను ఎంతో అభివృద్ధి చేశామని ఏసీఏ అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వ్యాఖ్యానించారు. ఇవాళ (మంగళవారం) విజయవాడలో ఏసీఏ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఏసీఏ సెక్రటరీ సానా సతీశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.... విశాఖపట్నం స్టేడియాన్ని పునరుద్ధరణ చేశామని తెలిపారు. ఏ గ్రౌండ్‌లానే గ్రౌండ్‌లో కూడా రెస్ట్ రూమ్స్ పెట్టబోతున్నామని వెల్లడించారు. విశాఖ స్టేడియంలో ఛైర్స్ మారుస్తున్నామని వివరించారు. మిథలి రాజ్‌ను ఉమెన్ టీమ్ మెంటార్‌గా నియమించబోతున్నామని వెల్లడించారు కేశినేని శివనాథ్. ఏసీఏ చరిత్రలో ఈ ఏడాది జరిగినన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లు గతంలో ఎన్నడూ జరగలేదని చెప్పుకొచ్చారు. ఉమెన్స్ వరల్డ్ కప్ మ్యాచ్‌లు కూడా జరిగాయని తెలిపారు. మహిళా క్రికటర్ల పేర్లు రెండు

2లో

# తాటతీస్తా

డానికి ప్రభుత్వం అవకాశం ఇస్తుం దన్నారు. గతంలో జ్యుడిషియరీతో పాటు కొంతమం దిని టార్గెట్ చేసి అసభ్య పోస్టులు పెట్టారని గుర్తు చేశారు. విదేశాల్లో ఉ ండి అభ్యంతర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అందుకోసం బలమైన లీగల్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటుచేయాల్సి ఉందన్నారు. ఉ ద్దేశపూర్వకంగా తప్పుడు పోస్టుల కట్టడికి కేంద్ర ప్రభుత్వం సహయోగ్ ఇంటిగ్రేషన్ పోర్టల్ ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా లోకేశ్ గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి భార్యపై పోస్ట్ పెడితే.. తమ పార్టీ వాడైనా ఆ వ్యక్తిని జైలుకు పంపించామని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ వెల్లడించారు. వ్యక్తిత్వ హననం, వ్యక్తిగతమైన వ్యాఖ్యలు.. ముఖ్యంగా మహిళల పట్ల అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో సెకన్ల వ్యవధిలో కంటెంట్ స్ప్రెడ్ అవుతోందని తెలిపారు. ఫలితంగా ఆ ప్రభావం వెనువెంటనే చూపుతుందని.. తద్వారా కాంట్రవర్సీ ఎక్కువగా జనంలోకి వెళుతోందని సోదాహరణగా వివరించారు లోకేశ్. ఉ ద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసేవారిపై నిఘా పెట్టాలని లోకేశ్. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో అమలు చేస్తున్న చట్టాలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆస్ట్రేలియా, ఈయూ, యూకేలలో ఇండిపెండెంట్ రెగ్యులేషన్స్ అమలు చేస్తూ హెవీ పెనాల్టీస్ విధిస్తున్నారని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఐటీ యాక్ట్ 2000 ఉ సేఫ్ హార్బర్, బ్లాకింగ్ పవర్స్, ఐటీ రూల్స్ 2021 ఉ కంప్లయన్స్ అండ్ ట్రేసబిలిటీ, డీపీడీపీ యాక్ట్– 2023 డేటా ప్రొటెక్షన్ ఫ్రేమ్ వర్క్, జ్యుడిషియల్ సేఫ్ గార్డ్స్ ఉ ఫ్రెష్ స్పీచ్ అండ్ ప్రైవసీలపై ఈ సమావేశం వేదికగా వారు చర్చించారు.

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం.. కీలక నిర్ణయాలు

112 ఉన్నాయని.. వాటిని లాటరీ పద్ధతి ద్వారా ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. కృష్ణా రివర్ ఫ్రంట్‌లో మెరీనా వద్ద 60 బోట్ల పార్కింగ్‌కు పీపీపీ మోడ్‌లో ఒక ఎకరం ఇచ్చేందుకు సీఆర్డీఏ అంగీకరించిందన్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు మీద నాలుగున్నర ఎకరాల ల్యాండ్ పూలింగ్ పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు. ఈ భూమికి బుధవారం ల్యాండ్ అక్విజేషన్‌కు నోటీసు ఇస్తున్నామని.. ఇది తప్పనిసరి పరిస్థితుల్లో ఇవ్వాల్సి వస్తోందన్నారు. ప్రోసీజర్ ప్రకారం ఆ భూమిని తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అమరావతి రాజధాని నగరంలో మౌలిక వసతుల కల్పన, భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోందని చెప్పారు.

స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం లాంటివి అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అందులోభాగంగా రైల్వే ట్రాక్, అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డుకు 7 గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ చేయాలని నిర్ణయించామన్నారు. బుధవారం ఎంద్రాయి, వడ్డమాను గ్రామాల్లో ఈ కార్యక్రమం ప్రారంభిస్తామని ప్రకటించారు. పెదకూరపాడులోని ఎంద్రాయి, తుళ్లూరు మండలంలోని వడ్డమానులో తాను పాల్గొంటానని మంత్రి నారాయణ తెలిపారు. ఆయా గ్రామాలకు వీలైనంత తొందరలో మౌలిక వసతులు కల్పిస్తామని ప్రకటించారు. ముందు ఈ గ్రామాల్లో 2 లైన్ల రహదారుల నిర్మాణం పూర్తిచేయాలని నిర్ణయించామన్నారు. 16666.57 ఎకరాలు మొత్తంగా ల్యాండ్ పూలింగ్‌కు తీసుకోవాలని నిర్ణయించామని పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్ వేసేటప్పుడు గతంలోనే కృష్ణానది, విజయవాడ – చెన్నై హైవే, అవుటర్ రింగ్ రోడ్డుకు రూపకల్పన జరిగిందన్నారు. త్రీమెన్ కమిటీలో రైతులు తెచ్చిన సమస్యలపై పరిశీలించి పరిష్కరించే అంశంపైనా కూడా చర్చించామని మంత్రి నారాయణ ఈ సందర్భంగా తెలిపారు.

## ఏసీఏ కీలక నిర్ణయం..

గేట్స్‌కి పెట్టామని వెల్లడించారు. త్వరలో మహిళా క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్పోర్ట్స్ సెంటర్‌గా మంగళగిరి స్టేడియాన్ని మార్చబోతున్నామని తెలిపారు. బెంగళూరు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లాగా మూలపాడును డెవలప్‌మెంట్ చేయబోతున్నామని వివరించారు. కడప స్టేడియం మౌలిక వసతులు సరిగా లేవని చెప్పుకొచ్చారు. అక్కడ రూమ్స్ నిర్మించబోతున్నామని తెలిపారు. రూరల్ టాలెంట్ సెర్చ్ పేరుతో రూరల్ క్రికెటర్స్‌ను వెలికితీసి కోచింగ్ క్యాంప్‌లను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విదేశీ కోచ్‌ను ఆంధ్ర టీమ్‌కి నియమించబోతున్నామని వివరించారు. వరల్డ్ కప్ సమయంలో మహిళా క్రికెటర్స్‌ను మంత్రి నారా లోకేశ్ ఎంకరేజ్ చేశారని తెలిపారు. ఆ టీమే వరల్డ్ కప్ గెలవడం అనందంగా ఉందని కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

పారదృకత్వంతో ముందుకు వెళ్తున్నాం:సానా సతీశ్

న్యూజిలాండ్ ప్లేయర్ గ్యాసీ స్టీడ్‌ను ఏసీఏ కోచ్‌గా నియమించబోతున్నామని ఏసీఏ సెక్రటరీ సానా సతీశ్ పేర్కొన్నారు. మిథలిఅబశ్రీశ్రీరాజ్‌ను ఉమెన్ టీమ్ మెంటార్‌గా నియమించబోతున్నామని వెల్లడించారు. పారదృకత్వంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లు ఎన్నున్నా పారదృకతతోనే వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. అండర్ 14 టాలెంట్ హంట్ నిర్వహించబోతున్నామని ప్రకటించారు. కొత్త క్రీడాకారులను ప్రోత్సహించడంపైనే దృష్టి సారించామని వివరించారు.క్రికెట్ అసోసియేషన్స్‌కు రూ.10 లక్షల నుంచి రూ. 50 లక్షలకు పెంచుతున్నామని వెల్లడించారు. తమ దృష్టికి వచ్చిన నూతన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని సానా సతీశ్ పేర్కొన్నారు

## కోనసీమ జిల్లా గ్యాస్ లీక్ ఘటన.. అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు

శాతం గ్యాస్ ప్రెజర్ తఅబశ్రీశ్రీగ్గిందఅబశ్రీశ్రీని మంత్రికి తెలిపారు అధికారులు. ఢిల్లీ నుంచి ఘటనాస్థలానికి నిపుణుల బృందం వఅబశ్రీశ్రీచ్చిందని వెల్లడించారు. ఉష్ణోగ్రతలు తగ్గించేందుకు వాటరింగ్ చర్యలు చేపఅబశ్రీశ్రీట్టినఅబశ్రీశ్రీట్లు వివఅబశ్రీశ్రీరించారు. ఈరోజు(బుధవారం) సాయంత్రానికి మంటలు అదుపులోకి వచ్చే అవకాశం ఉందఅబశ్రీశ్రీని మంత్రి తెలిపారు. అవసరమైన చోట్ల అధికారులు, సిబ్బంది క్షత్రస్థాయిలో ఉండి పరిస్థితిని సమర్థవంతంగా నిర్వహించాలఅబశ్రీశ్రీని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఆహార పదార్థాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, వృద్ధులు, పిల్లలు, గర్భిణులు, అనారోగ్యంతో ఉన్నవారి పఅబశ్రీశ్రీట్లఅబశ్రీశ్రీ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులఅబశ్రీశ్రీకు మార్గనిర్దేశం చేశారు. అవసరమైతే అదనపు వనరులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## టీడీపీ కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎష్ షర్మిల విమర్శలు

మరోవైపు వైసీపీపైనా వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళు జాబ్ క్యాలెండర్ పేరుతో యువత చెవుల్లో పూలు పెడితే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏకంగా క్యాలీఫ్లవర్లు పెడుతోందంటూ సెటైర్లు వేశారు. 2025 జనవరి 1 నుంచి క్రమం తప్పని జాబ్ క్యాలెండర్ ఎక్కడని ప్రశ్నించారు. రెండేళ్లలో రెండు జాబ్ క్యాలెండర్ల సంగతేంటి ? ఇదిగో అదిగో అని ఊరించడమే తప్పా ఉద్యోగాల భర్తీ షెడ్యూల్ ఏది ? కూటమి ప్రభుత్వ హామీ జాబ్ క్యాలెండర్ కాదు..జోక్ క్యాలెండర్. నిరుద్యోగ బిడ్డలను దగా చేసిన దగా క్యాలెండర్.. అంటూ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శించారు.

జాబ్ క్యాలెండర్ కోసం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 50 లక్షల మంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని.. ఉన్నది సైతం అమ్ముకుని కోచింగులు తీసుకుంటున్నారని షర్మిల పేర్కొన్నారు. వీరంతా ఉద్యోగాలు ఇస్తారా లేదా అనే తీవ్ర ఆందోళనలో ఉ న్నారన్నారు. ప్రభుత్వ విభాగాల్లో కలిపి ఖాళీలు 2 లక్షలకు పైగా ఉన్నాయన్న వైఎస్ షర్మిల.. వెంటనే రెండు లక్షల ఉద్యోగాలకు సంబంధించిన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం కొలువులు ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, రాష్ట్ర నిరుద్యోగుల పక్షన డిమాండ్ చేస్తున్నామని వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు.

## జగన్‌పై మంత్రి నిమ్మల ఫైర్

ఎన్టీఆర్ దూరదృష్టితో వ్యవహరించారని గుర్తుచేశారు. రాయలసీమ కరవుకు సాగునీరే శాశ్వత పరిష్కారమని ఎన్టీఆర్ వాటిని ప్రారంభించారని.. చంద్రబాబు వాటిని కొనసాగించారన్నారు. రాయలసీమలో ఏ ప్రాజెక్టు, రిజర్వాయర్ పేరు చెప్పినా గుర్తుకువచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబులే అని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

రిజర్వాయర్లు కళకళ..

ఒక సీజన్‌కు నీటిని ఉపయోగించుకున్నాక కూడా ప్రాజెక్టులలో 86 శాతం నీరు నిల్వ ఉందని తెలిపారు. 79 శాతం రాయలసీమలో నీటినిల్వ రెండవ క్రాంప్ కోసం నిల్వ ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో రిజర్వాయర్లు కళకళలాడేవని.. నేడు చంద్రబాబు పాలనలో కూడా అలానే ఉన్నాయని చెప్పారు. రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ రెడ్డి హంద్రీనీవాకు చెందిన 3500 క్యూసెక్కుల నీటిని ఎందుకు పంపింగ్ చేయలేదని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి రాగానే మడకశిరకు కృష్ణా నీటిని తీసుకువెళ్ళామని నిమ్మల రామానాయుడు చెప్పారు.

ఐదేళ్లలో నిర్లక్ష్యం...

2019 – 24లో ఐదేళ్లలో రూ.514 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో రూ.3140 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. రాయలసీమ ప్రాజెక్టులు ఐదేళ్లలో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఫించా ప్రాజెక్టు తెగిపోయి దాని ప్రభావం అన్నమయ్య ప్రాజెక్టుపై పడుతుందని చెప్పినా జగన్ పట్టించుకోలేదని మండిపడ్డారు. వైసీపీ నేతల ఇసుక దోపిడీ కోసం ఫించా నుంచి వచ్చిన నీటితో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిందని వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రాయలసీమకు వెళ్లి ఎవ్వరినైనా పరామర్శించారా అంటూ నిలదీశారు.

## విషయం జెన్యూన్ గా ఉంటే స్ఫూర్తి ఫౌండేషన్ సహకారం తప్పనిసరి





**: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** నిజమైన పేదరికం ఉండి చదువుల్లో రాణిస్తూ ఫీజులు కట్టలేని పరిస్థితి ఉ న్న, నడవలేని వికలాంగులు ఉన్న, ఇంకా ఇతరత్రా ఆసరా లేని ఇబ్బందులు ఉన్నా స్ఫూర్తి ఫౌండేషన్ అండగా ఉంటుందని వ్యవస్థాపక అధ్యక్షులు అన్నారు మంగళవారం స్ఫూర్తి ఫౌండేషన్ సహకారంతో వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ పెదకూరపాడు మండలంలోని పెదకూరపాడు,పెద్దమక్కన, లింగంగుంట్ల గ్రామాలకు చెందిన వికలాంగులకు ప్రముఖ సోషల్ ఆర్గనైజేషన్ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీవ్యాల్ ట్రై సైకిళ్లు మంగళవారం సమకూర్చారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల ప్రధాన కార్యదర్శి షేక్ న్యామతుల్లా వికలాంగులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఫౌండేషన్ ప్రతినిధి కడియాల శివప్రసాద్ దృష్టికి తీస్కుళ్లారు. కడియాల శివప్రసాద్ వెంటనే స్పందించి ట్రై సైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యామతుల్లా ఫౌండేషన్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు చాలా మంచి కార్యక్రమాలు చేస్తున్నారని అన్ని గ్రామాల ప్రజలు కొనియాడుతున్నారు.

## అధికారులకు కీలక ఆదేశాలు

నాటికి గ్రీన్ వాల్ నిర్మాణ లక్ష్యం

అధికారుల వివరాల ప్రకారం, ఈ ప్రతిష్ఠాత్మక పర్యావరణ ప్రాజెక్ట్‌ను 2030 నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా నిర్దేశించారు. రాష్ట్రంలోని 1,034 కిలోమీటర్ల తీరప్రాంతం వెంట 5 కిలోమీటర్ల వెడల్పుతో గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ గ్రీన్ వాల్ ద్వారా తీరప్రాంతాలను పర్యావరణ పరంగా బలోపేతం చేయడంతో పాటు, భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన సహజ వనరులు అందుబాటులో ఉంచడం ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు.

తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల నుంచి రక్షణ

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్‌ను జీవన పర్యావరణ కవచంగా అభివర్ణించారు. తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల, తీర ప్రాంత కోత వంటి ప్రకృతి విపత్తుల నుంచి ప్రజలను, భూభాగాన్ని రక్షంచడంలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ప్రత్యేకంగా తీరప్రాంత గ్రామాలు ఎదుర్కొంటున్న పర్యావరణ ప్రమాదాలకు ఇది దీర్ఘకాలిక పరిష్కారంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆంధ్రప్రదేశ్‌కు పర్యావరణ పరంగా మైలురాయిగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. శాస్త్రీయ పద్ధతులు, నిపుణుల సూచనలతో ఈ ప్రాజెక్ట్ అమలు చేయాలని స్పష్టం చేశారు.

జీవవైవిధ్యం, జీవనోపాధి పెంపే లక్ష్యం

ఈ ప్రాజెక్ట్ ద్వారా కేవలం పర్యావరణ రక్షణే కాకుండా, జీవవైవిధ్యాన్ని పెంపొందించడం, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు సృష్టించడం కూడా లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. మత్స్యకారులు, తీరప్రాంత రైతులు, అటవీ ఆధారిత జీవనోపాధులపై ఆధారపడే వర్గాలకు ఈ ప్రాజెక్ట్ ద్వారా లాభం చేకూరుతుందని వివరించారు.

ఆఫ్రికన్ గ్రేట్ గ్రీన్‌వాల్ నుంచి ప్రేరణ

ఈ ప్రాజెక్ట్ రూపకల్పనకు ఆఫ్రికన్ గ్రేట్ గ్రీన్‌వాల్ నుంచి ప్రేరణ పొందినట్లు అధికారులు వెల్లడించారు. ప్రధానంగా మడ అడవులు (మ్యాంగ్రోవ్స్), సరుగుడు ఉప్పు తట్టుకునే ఇతర చెట్ల జాతులు నాటడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఇవి తీర ప్రాంతాల్లో మట్టి కోతను అడ్డుకోవడంలో, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకంగా పనిచేస్తాయని అధికారులులు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతీలాల్ దండే, ప్రిన్సిపల్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పీవీ చలపతి రావు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## తండ్రిని మించిన దేవుడు లేడు



**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 6** తన జన్మకు కారణం ఐన తండ్రిని మించిన దైవం లేడని బర్ల నాగేశ్వరావు అన్నారు. తమకు జన్మ ఇచ్చి పెంచి పెద్దచేసి ప్రయోజకులుగా చేయడానికి మా తండ్రి చేసిన కృషీ మరువలేనిదని నాగేశ్వరావు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం లోని తాతా నగరం స్వర్గీయ బర్ల సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా ఈ రోజు బలభద్రపురం_ అర్_ సంక్షమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు.తన తండ్రి పై ప్రేమ తో నాగేశ్వరరావు అతని భార్య విజయలక్ష్మకలసి ఈ అన్నదానం జరిపించారని ఈ సందర్భంగా స్వర్గీయ సత్యనారాయణ ఆత్మశాంతి కోరుతూ శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.స్వర్గీయ బర్ల సత్యనారాయణ అందరితో మంచిగా కలుపుగోలుగా ఉండేవారని, ఎటువంటి వివాదాలకు వెళ్లకుండా జీవితం సుఖమంతంగా గడిపారని ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని స్వర్గీయ సత్యనారాయణ ఆత్మ శాంతి కోసం ప్రార్ధన చేశారు. బలభద్రపురం_ అర్_ సంక్షమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం ఆకలితో ఉన్న నిరుపేదలకు మూడు పూటలా ఉచితం గా భోజనంపెట్టి ఆకలి తీరుస్తారు.

## యూరియా పంపిణీ కార్యక్రమంలో గంగారావు

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన గుంజా గంగారావు మంగళవారం గ్రామంలో యూరియా కట్టలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు అందిస్తున్నది కూటమి ప్రభుత్వమేనని తెలిపారు. రైతును రారాజుగా చూడాలన్నదే చంద్రన్న ఆశయమన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి పట్టణం తాలూకా బస్టాండ్ వద్ద 18లక్షల 40,000వేల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన వంద అడుగుల జాతీయ జెండాను పరిశీలించిన. శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మ నారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న కూటమి రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల వార్డు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఓబులేసునిపల్లె గ్రామం నందు పొలంపిలుస్తుంది కార్యక్రమం.





క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా,దుర్గి మండలంలోని ఓబులేసునిపల్లె గ్రామం నందు పొలంపిలుస్తుంది కార్యక్రమం. నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం నందు దుర్గి మండల వ్యవసాయ అధికారి వారు క్షేత్ర స్థాయి పొలాలను సందర్శించడం జరిగినది.కంది,మొక్కజొన్న మరియు వరిగలు పంటలను సందర్శించడం జరిగినది.ప్రస్తుతం మొక్క జొన్న పంటలో చీడ పీడలు,పురుగులు ఏమి కూడా ఆశించలేదు.పంట కూడా ఆరోగ్యకరంగా వుంది.కంది పంట కూడా ఆశజానికంగా వుంది.మెట్ట కందులు 6-7 క్వింటాల్ల దిగుబడి వచ్చే అవకాశం వుంది.వరిగలు కూడా బాగా ఆశజానికంగా వుంది ఎకరానికి 10 క్వింటాల్ల దిగుబడి వచ్చే అవకాశం వున్నది.వరిగల ద్వారా పెట్టుబడి తక్కువతో ఎక్కువ ఆదాయం పొందవచ్చునని తెలియజేయండి జరిగినది.ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వరిగలు,రాగి,కొర్రలు, సామలు వంటి పంటలను సాగు చేసి ఎక్కువ ఆదాయం పొందుటకు వీలుగా వున్న పంటలు.ఈ కార్యక్రమం నందు దుర్గి మండల వ్యవసాయ అధికారి వై.అమీర్ రెడ్డి, ఓబులేసునిపల్లె వి ఏ ఏ టి.దిలీప్ చశీద్ మరియు గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# 31వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమంలో



క్రోసూరు క్రైమ్ కౌంటర్ క్రోసూరు మండలం పీసపాడు గ్రామంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించారు. యాభై శాతం సబ్సిడీతో మంజూరైన 2లక్షల రూపాయల గోకులం షెడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రజల సమస్యలను స్వయంగా విని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలోని రైతులు రెవెన్యూ ఆన్లైన్ సమస్యలను తమ దృష్టికి తీసుకురావడంతో వాటిని వేంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. క్రోసూరు మండలంలోని రైతులకు రాజ ముద్రతో ఉన్నా పాస్ బుక్ లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. జగన్ రైతుల భూముల రాళ్లపై,పాస్ బుక్ ల పై తన ఫోటోలను వేసుకుని రైతుల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నం చేశారన్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సమస్యలపై సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు అర్హులైన వారికి చేరేలా పనిచేయాలన్నారు. గ్రామంలోని ముఖ్య నాయకులతో మాట్లాడి కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తె వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబాలతో ఆప్యాయంగా మాట్లాడారు. వారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న రోడ్లు డ్రైనేజీల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షలు మొగల్ జాన్, ముఖ్యనాయకులు కంచేటి సాయి,తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : 31వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమంలో భాగంగా క్రోసూరు మండలం పీసపాడు గ్రామంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించారు. యాభై శాతం సబ్సిడీతో మంజూరైన 2లక్షల రూపాయల గోకులం షెడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రజల సమస్యలను స్వయంగా విని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలోని రైతులు రెవెన్యూ ఆన్లైన్ సమస్యలను తమ దృష్టికి తీసుకురావడంతో వాటిని వేంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. క్రోసూరు మండలంలోని రైతులకు రాజ ముద్రతో ఉన్నా పాస్ బుక్ లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. జగన్ రైతుల భూముల రాళ్లపై,పాస్ బుక్ ల పై తన ఫోటోలను వేసుకుని రైతుల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నం చేశారన్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సమస్యలపై సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు అర్హులైన వారికి చేరేలా పనిచేయాలన్నారు. గ్రామంలోని ముఖ్య నాయకులతో మాట్లాడి కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తె వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబాలతో ఆప్యాయంగా మాట్లాడారు. వారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న రోడ్లు డ్రైనేజీల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్వో నాగరాజు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షలు మొగల్ జాన్, ముఖ్యనాయకులు కంచేటి సాయి,తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట మండలం ఓర్వకల్లు గ్రామం శ్రీ గగంగాదేవి పేరంటాలు అమ్మవారి చీరలు పాట




క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు క్రోసూరు గ్రామంలో వేసి ఉన్న శ్రీ వీరభద్ర మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము ఆవరణలో అచ్చంపేట మండలం ఓర్కల్లు గ్రామం గంగాదేవ పేరంటాళ్ళు అమ్మవారి చీరలో పాట 72000 వెంకటేష్ పాడుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో అధికారి కోటేశ్వరావు గారు ఎండోమెంట్ మేడం లీలావతి గారు పాల్గొన్నారు

# 31వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమంలో



క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు క్రోసూరు మండలం పీసపాడు గ్రామంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించారు. యాభై శాతం సబ్సిడీతో మంజూరైన 2లక్షల రూపాయల గోకులం షెడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రజల సమస్యలను స్వయంగా విని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలోని రైతులు రెవెన్యూ ఆన్లైన్ సమస్యలను తమ దృష్టికి తీసుకురావడంతో వాటిని వేంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. క్రోసూరు మండలంలోని రైతులకు రాజ ముద్రతో ఉన్నా పాస్ బుక్ లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. జగన్ రైతుల భూముల రాళ్లపై,పాస్ బుక్ ల పై తన ఫోటోలను వేసుకుని రైతుల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నం చేశారన్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సమస్యలపై సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు అర్హులైన వారికి చేరేలా పనిచేయాలన్నారు. గ్రామంలోని ముఖ్య నాయకులతో మాట్లాడి కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తె వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబాలతో ఆప్యాయంగా మాట్లాడారు. వారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న రోడ్లు డ్రైనేజీల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షలు మొగల్ జాన్, ముఖ్యనాయకులు కంచేటి సాయి,తదితరులు పాల్గొన్నారు.

# ఐ హెచ్ఆర్ఎఫ్ నేషనల్ వైస్ చైర్మన్ గా ఆర్వై. కంబగిరి స్వామి



క్రైమ్ కౌంటర్ న్యూస్: కొలిమిగుండ్ల అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ గా నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలానికి చెందిన ఆర్వై. కంబగిరి స్వామి గారు ఎంపిక అనంతరం ఆయన పదవి బాధ్యతలు కూడా చేపట్టడం జరిగిందని ఐహెచ్ఆర్ఎఫ్ నేషనల్ చైర్మన్ సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది కొంగర అనిల్ కుమార్ గారు బుధవారం ఢిల్లీలోని ఐ హెచ్ ఆర్ ఎఫ్ సెంట్రల్ కార్యాలయం నుండి ఐడెంటి కార్డు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు అనంతరం అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ గా నిర్వహిస్తున్న ఆయన సేవలను గుర్తించి అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలో ఆయన సేవలు ఎంతైనా అవసరమని గుర్తించి నేషనల్ లీగల్ అడ్వైజర్ కమిటీ కోర్ కమిటీ అధికారికంగా నియమించామన్నారు సర్వ మానవ హక్కుల పరిరక్షణలో భాగంగా భారతదేశ పౌరులకు భారత రాజ్యాంగంలోని హక్కులను అవగాహన కల్పిస్తూ అందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలని తెలిపారు

# మెడికల్ క్లినిక్ కోసం స్థల పరిశీలన పాల్గొన్న ఏఈ రమేష్



కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు గ్రామంలో ఆయుర్వేద మెడికల్ క్లినిక్ స్థల పరిశీలన కోసం మంగళవారం గ్రామంలో కొన్ని ప్రాంతాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ హంద్ర ప్రసాద్, సచివాలయ సిబ్బంది అనూహ్య పాల్గొన్నారు

# పశుదాణా పంపిణీ చేసిన జంగాల ప్రసాద్




క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలం 75తాళ్లూరు గ్రామం లో పశువుల దాణా పంపిణి కార్యక్రమం లో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జంగాల వరప్రసాద్,నాగేళ్ల అమరారెడ్డి,గంటా రమేష్,జొన్నల దర్గా రెడ్డి, జంగాల పవన్, తాళ్ళూరి రమేష్, మరియు హాస్పిటల్ సిబ్బంది రైతులు పాలొన్నారు

# మంత్రులను కలిసిన ఎమ్మెల్యే కొండయ్య





చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ సెక్రటరియట్ నందు రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర సాంఘిక సంక్షమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణ, అభివృద్ధి, సంక్షమ పథకాలు అమలు అవుతున్న తీరును వారికి వివరించారు. అనంతరం వారు రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై కొద్దిగా సేపు చర్చించారు.

# మహాత్మా గాంధీని కించపరచడం తగదు



దర్శి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పేరు మార్చిందని, నరేగా చట్టాన్ని యధా విధిగా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెంకట కృష్ణారెడ్డి కలెక్టర్ రాజా బాబు ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2006లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. అలాంటి మహెూన్నత పథకానికి బిజెపి ప్రభుత్వం తూట్లపొడుస్తుందని, రానున్న రోజుల్లో ఈ పథకాన్ని ఎత్తివేసే దిశగా కుట్ర పొందుతుందని వెంకట కృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. పేదల కరువు పని పై కేంద్రం కుట్రలు చేస్తుంటే ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం దారుణమని ఆయన విమర్శించారు. బిజెపి చేస్తున్న నల్ల చట్టాలకు చప్పట్లు కొట్టటం అత్యంత సిగ్గుచేటని వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పనికి ఆహార పథకంతో రాష్ట్రంలో ఏటా 80 లక్షల మంది పేదలకు ఉపాధి హక్కుగా మారిందని ఆయన చెప్పారు.

# మంచినీటి బోరు ప్రారంభోత్సవం మరియు టవల్స్ పంపిణీ కార్యక్రమంలో గంగారావు







క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు నియోజకవర్గంలోని బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన గుంజ గంగారావు గ్రామంలో షేర్ టు షేర్ సంస్థ ఏర్పాటుచేసిన మంచినీటి బోరు ప్రారంభోత్సవంలో మరియు రాజుపాలెం విఆర్ఓ సంస్థ ఆధ్వర్యంలో టవల్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఇంకా ఓర్సు రాంబాబు, మండల బిజెపి అధ్యక్షులు రాజు, నితీష్ మణికంఠు, యేసుపదం, తమ్మిశెట్టి వెంకటగిరి, జోసెఫ్, ఉప్పు శ్రీను ,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# విద్యాశాఖ నియోజకవర్గ స్థాయి సమావేశం పాల్గొన్న డిఇఓ రామారావు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గ విద్యాశాఖ సమీక్ష సమావేశం పెదకూరపాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె. రామారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సమావేశమునకు ఉపవిద్యాశాఖ అధికారి, పెదకూరపాడు, అమరావతి, క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏ ఈ సి ఆర్ ఎం టి ఎస్ లు హాజరు కావడం హాజరయ్యారు . ఈ సమావేశంలో ఐ గాట్ కర్మయోగి ,పరీక్ష పే చర్చ, పి ఐ ఎస్, జి ఎఫ్ ఎల్ ఎన్, 100 రోజుల పదవ తరగతి యాక్షన్ ప్లాన్, సివిల్ వర్క్స్, ఎక్స్పెండిచర్, కస్తూరిబా స్కూల్ పనితీరు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పనితీరులను డీఈవో అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పదవ తరగతి మంచి ఉత్తీర్ణత సాధించేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో నీ అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు వై. ప్రసాద్ రావు ,టి. సత్యనారాయణ శివబాబు, ప్రసాద్ కృష్ణ, గణేష్ , శ్రీమతి రాజకుమారి, బాల సుందర రావు , జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్,ఎఇ లు, సిఆర్ఎం టివిస్ తదితరులు పాల్గొన్నారు.

# పొద్దున 10 నుండి సాయంత్రం ఏడు వరకు ప్రజల్లోనే ఎమ్మెల్యే ప్రవీణ్






క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు పర్యటన కార్యక్రమాన్ని 31వ రోజు క్రోసూరు మండలం పీసపాడులో గ్రామంలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.రెవెన్యూ అధికారులు ఆన్లైన్ సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలన్న ఎమ్మెల్యే.కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్న ఎమ్మెల్యే. గ్రామ స్థాయి నుండి ప్రజల సమస్యల పరిష్కారం,గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రజల వద్దకు ప్రవీణ్ పర్యటన కార్యక్రమం కొనసాగుతుందన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచేటి సాయి , ఎమ్మార్వో నాగరాజు,ఎండిఓ జి. రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కిశోర బాల బాలికలకు వివాహం వల్ల కలిగే నష్టాలను తెలియజేసిన సూపర్వైజర్ హిమాంబి



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ : బాల్య వివాహ ముక్త భారత్ 100 రోజుల కార్యక్రమం లో భాగంగా పెదకూరపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు కిషోరి బాల బాలికలకు బాల్య వివాహల వల్ల కలిగే దుష్పరిణామాల గురుంచి అవగాహన కల్పించారు పెదకూరపాడు మండల అంగన్వాడి సూపర్వైజర్ షేక్ పెద ఇమాంబి ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మాయి కి 18 సంవత్సరం, అబ్బాయి కి 21 సంవత్సరం లు నిండకుండా వివాహం చేయరాదని, వివాహం చేస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం శిక్షర్హులు అవుతారని తెలియజేశారు, ఈ కార్యక్రమం లో జడ్పీ ప్రధానోపాధ్యాయులు_.వి. రమణ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# రహదారి భద్రత మాసోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఒంగోలు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ పట్టణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పాల్గొని ప్రకాశం భవనం నుంచి మినీ స్టేడియం వరకు ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలను పాటించటం అందరి బాధ్యత అని అన్నారు. వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ వంటివి ధరించాలని ఎమ్మెల్యే సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వలన చాలా కుటుంబాలు అంధకారంలో కూడికపోయాయని ఎమ్మెల్యే జనార్దన్ రావు తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డి టి సి ఆర్ సుశీల, రహదారుల భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపి, కమిషనర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road. Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.